సాక్షి చిత్తూరు
శుక్రవారం । 8 । డిసెంబర్ । 2023



11న సంగీత, నాటక పోటీలు

డైట్‌లో జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు డైట్ కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ తెలిపారు. - 8లో



పాస్టర్లకు ప్రేమతో కానుక

పాస్టర్లకు ప్రేమతో కానుక కార్యక్రమం అభినందనీయమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. - 8లో



పల్లెల్లో దొంగలు పడ్డారు

చిట్రెడ్డిపల్లె, గొంగివారిపల్లెల్లో బుధవారం రాత్రి దొంగలు పడి, అందినకాడికి దోచుకెళ్లిన సంఘటన వెలుగులోకి వచ్చింది. - 8లో

న్యూస్‌రీల్

పకడ్బందీగా వికసిత్ భారత్



ప్రత్యేకాధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్పయాత్రను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కేంద్రం నుంచి జిల్లా పర్యటనకు విచ్చేసిన ప్రత్యేకాధికారి సచింద్రకుమార్ పట్నాయక్‌ను కలెక్టర్ గురువారం ఆర్‌అండ్‌బీ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో అమలు చేస్తున్న వికసిత్ భారత్ అమలు తీరుపై చర్చించారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ఆయనకు వివరించారు.

నేడు, రేపు జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ఈ నెల 8, 9 తేదీల్లో కేంద్ర బృందం పర్యటించనుంది. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌కు ఉత్తర్వులు అందాయి. కేంద్రం నుంచి విచ్చేస్తున్న బృందం సభ్యులు శుక్ర, శనివారాల్లో పలు మండలాల్లో పర్యటించనున్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించనున్నారు. చిన్నారుల సామర్థ్యాలను పరీక్షించనున్నారు.

కేంద్ర సహాయ మంత్రి జిల్లాకు రాక రేపు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాకు ఈ నెల 9వ తేదీన కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి భగవంత్ కృష్ణారావ్ కరాడ్ విచ్చేయనున్నారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌కు ఉత్తర్వులు అందాయి. ఆయన జిల్లాలో అమలవుతున్న వికసిత్ భారత్ సంకల్పయాత్రను పరిశీలించనున్నారు. అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆయన పర్యటనకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది.

నేడు రోల్ అబ్జర్వర్ జిల్లాకు రాక

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల సంఘం నియమించిన రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఈ నెల 8వ తేదీన జిల్లాకు రానున్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌కు గురువారం ఉత్తర్వులు అందాయి. ఆయన శుక్రవారం పలు మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్‌లో వివిధ గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

వినాయకునికి వెండి పూలమాల బహూకరణ



ఆలయాధికారులకు వెండి పూలమాల అందజేస్తున్న దాత

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారికి ప్రకాశం జిల్లా కొండెపికి చెందిన దాత అంకులయ్య వెండి పూలమాల బహూకరించారు. గురువారం రాత్రి దాత తన స్నేహితులతో కలసి స్వామివారి దర్శనార్థం విచ్చేసి ఆయన సుమారు రూ.2లక్షల విలువ చేసే 2.5 కిలోల వెండి మాలను ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డికి అందజేశారు. వారికి ఆలయాధికారులు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేదపండితుల ఆశీర్వచనం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కోళ్లఫామ్ కొత్తగా .. లాభాలు నికరంగా..

ప్రస్తుతం అనుకూలించని వాతావరణ పరిస్థితులు.. నాణ్యమైన కోళ్ల ఉత్పత్తి లేమి.. కూలీల కొరత.. మేత వృథా.. వెరసి నష్టాలతో పౌల్ట్రీరైతులు బాధపడుతున్నారు. ఈ స్థితిని అధిగమించి..లాభాల బాట పట్టడానికి నేడు కొత్త విధానం వచ్చింది. అదే పర్యావరణ నియంత్రణ పౌల్ట్రీ విధానం. పెట్టుబడి కాస్త ఎక్కువైనా.. అధిక నికర లాభాలు ఆర్జించి పెడుతోంది. ఈసీ విధానంపై ప్రత్యేక కథనం.


- ఈసీ పౌల్ట్రీ వైపు రైతుల చూపు
- ఏడాదికి ఎనిమిది దఫాలు కోళ్ల పెంపకం
- ఔత్సాహిక రైతులు, నిరుద్యోగులకు వరం
- వి.కోట ప్రాంతంలో విజయవంతంగా ఈసీ కోళ్లఫామ్
- ఒకరితోనే నిర్వహణ

ఈసీ ఫామ్‌లో పెరుగుతున్న బ్రాయిలర్‌కోళ్లు



వి.కోట వద్ద ఉన్న ఈసీ పౌల్ట్రీఫామ్





పలమనేరు: సంప్రదాయ పద్ధతుల్లో ఏ పనులు చేసినా అనుకున్న లాభాలు లేక నష్టాలబాటలో ఉన్న రైతులు నూతన సాంకేతిక విధానాల వైపు ఆసక్తిని చూపుతున్నారు. సాధారణంగా బ్రాయిలర్ కోడిపిల్లలు(చిక్స్)ను ఓపెన్ ఫామ్స్‌లో రైతులు సంరక్షిస్తుంటారు. వీటి పెరుగుదలకు అవసరమైన ఉష్ణోగ్రత తగ్గినా, లేదా పెరిగినా ఆ ప్రభావం కోళ్లపై పడి రైతుకు ఆశించిన దిగుబడులు రావు. కానీ ఎన్విరాన్‌మెంట్లీ కంట్రోల్డ్ (ఈసీ) బ్రాయిలర్ ఫామ్‌లో చిక్స్ నుంచి కోళ్ల వరకు అవసరమైన ఉష్ణోగ్రతను కల్పించి, అధిక దిగుబడులను సాధించడమే ఈ కొత్త విధానం ప్రత్యేకత. ఈ విధానంలో కోళ్ల ఫారమ్ నిర్మించుకోవాలనుకునే ఔత్సాహిక రైతులు, నిరుద్యోగుల కోసం ప్రభుత్వం ఓ మంచి పథకం అందుబాటులోకి తీసుకొచ్చింది. పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో మాంసం, పాలు, గుడ్ల ఉత్పత్తిని పెంచాలన్న లక్ష్యంగా పెట్టుకుంది ప్రభుత్వం. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, నిరుద్యోగులకు 50 శాతం రాయితీతో రూ.50 లక్షల వరకు రుణం మంజూరు చేస్తోంది. దీంతో ఉమ్మడి జిల్లాలో పలువురు పౌల్ట్రీ రైతులు పెట్టుబడి ఎక్కువైనప్పటికీ ఈ విధానంపై ఆసక్తిని చూపుతున్నారు.

పథకం ఇలా..

నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద ఎవరైనా రుణం పొందవచ్చు. వ్యక్తిగతంగా లేదా స్వయం సహాయక సంఘాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్, రైతు సహకార సంఘాలు, జాయింట్ లయబిలిటీ గ్రూపులు, సెక్షన్ 8 కిందకు వచ్చే కంపెనీలు, అంటే హేచరీస్, కోడి పిల్లల పెంపక కేంద్రాలు, ఇలా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. జాతీయ బ్యాంకులు ఏవైనా ఈ పథకం కింద రుణాలు మంజూరు చేస్తాయి. ఈ స్కీమ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకోవాలి.

రైతు నాగరాజు ఈసీ ఫామ్స్ ఇలా...

పలమనేరు నియోజకవర్గంలోని వి.కోటకు చెందిన రైతు పీఎస్ నాగరాజు పౌల్ట్రీరంగంలోనూ నూతన ఒరవడిని సృష్టించారు. తన వ్యవసాయక్షేత్రంలో తూర్పు, పడమర ముఖంలో 400 అడుగుల పొడవు, 47 అడుగుల వెడల్పుతో 8,400 చదరపు మీటర్ల వైశాల్యంతో ఈసీ షెడ్డును నిర్మించారు. ఈ షెడ్డుకు 24 గంటలు త్రీఫేజ్ కరెంట్ సరఫరా అవసరమైన నేపథ్యంలో ముందుగా ట్రాన్స్‌కో నుంచి విద్యుత్ సరఫరాతోపాటు ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చుకున్నాడు. ఆపై బిగ్ టచ్‌మ్యాన్ అనే ఈసీ షెడ్ల నిర్మాణ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని, తన పొలంలో షెడ్డు నిర్మాణం చేపట్టారు. షెడ్డు లోపల రెండు వైపులా 80 అడుగుల మేర ఉష్ణోగ్రతలను అదుపులోకి తీసుకొచ్చే ఏసీ ఫ్యానెళ్లను అమర్చారు. కోళ్లకు మేత, నీటి కోసం ఆరు డ్రింక్లర్ లైన్లు, ఐదు ఫీడర్‌లైన్లను అమర్చారు. ఈసీ షెడ్డుకు అవసరమైన బోరు, మోటారు, ఓవర్‌హెడ్ ట్యాంకు, ఫీడ్ స్టోరేజీ గదిని ఏర్పాటు చేశారు. దాణా బస్తాలను హ్యాపర్‌లో ఓ మనిషి వేస్తే చాలు కోడిపిల్లలకు అవసరమైన దాణా, నీరు సెన్సార్ల సాయంతో ఆటోమేటిక్‌గా అందుతోంది. కోడిపిల్లలకు 27 డిగ్రీల ఉష్ణోగ్రత అవసరమైతే బయటి ఉష్ణోగ్రత పెరిగినప్పుడు వాటంతటవే ఫ్యాన్లు ఏసీ స్టార్ట్ అవుతుంది. ఓ వేళ వర్షం కురిసినా, లేదా చలి కారణంగా గాలిలో తేమశాతం తగ్గి ఉష్ణోగ్రత తగ్గితే అదే హీట్‌ను పెంచి కావాల్సిన ఉష్ణోగ్రతకు తీసుకొస్తుంది. వీటన్నింటి నియంత్రణకు ఫామ్‌లోనే ఓ మోనిటరింగ్ రూమ్ ఉంటుంది. అందులోని డ్యాష్ బోర్డుపై కోడి పిల్లలు తాగిన నీరు, ఆహారం, ఉష్ణోగ్రత తదితర వివరాలన్నీ డిస్‌ప్లే అవుతాయి. వాటిని చూసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా ఆగిపోయినప్పుడు సెకన్ల వ్యవధి లో ఆటోమేటిక్‌గా జనరేటర్ స్టార్ట్ అవుతుంది. పవర్ రాగానే అది ఆఫ్ అవుతుంది. ఈసీ షెడ్డు ని ర్మాణం, పరికరాలు అన్నింటికి కలిపి రూ.90 లక్షల నుంచి రూ.కోటి దాకా పెట్టుబడిగా పెట్టారు.

ఈ స్కీమ్ ద్వారా రుణం పొందాలనుకునే వారి పేరిట కనీసం ఒక ఎకరా భూమి ఉండాలి. ఇందుకు సంబంధించిన పత్రాలు కూడా ఇవ్వాలి. సొంత భూమి లేనివారు కౌలుకు తీసుకున్న భూమిపై కూడా రుణం పొందవచ్చు. అయితే భూమి యజమానులు, మీరు కలిసి జాయింట్ రుణం తీసుకునే వీలుంటుంది.

అవసరమైన డాక్యు మెంట్లు

- డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు.
- ఆధార్ కార్డు.
- కోళ్ల ఫారం ఏర్పాటు చేయదలచుకున్న భూమి ఫొటో.
- భూమికి సంబంధించిన పత్రాలు.
- పాన్ కార్డు.

అర్హతలివీ..

- ఓటర్ కార్డు.
- రుణం తీసుకోబోయే బ్యాంకులో మీ ఖాతాకు చెందిన రెండు క్యాన్సిల్డ్ చెక్కులు.
- మ్యాండేటరీ ఫామ్.
- చిరునామా ధ్రువీకరణ పత్రం.
- కుల ధ్రువీకరణ పత్రం (అవసరమైతే).
- విద్యార్హత పత్రాలు.
- శిక్షణ పొంది ఉంటే ఆ సర్టిఫికెట్.
- స్కాన్ చేసిన ఔత్సాహిక వేత్త సంతకం.

ఈసీ షెడ్లతో లాభాలివీ..

- సాధారణ పౌల్ట్రీఫామ్‌లో స్పేస్‌లోనే ఈసీలో రెట్టింపు చిక్స్ నిర్వహణ.
- 35 రోజుల్లోనే 2.3 కిలోల బరువు కలిగిన కోళ్ల ఉత్పత్తి.
- ఓపెన్ పౌల్ట్రీలో ఏటా 5 పంటలైతే ఇందులో 8 పంటలు చేసుకోవచ్చు.
- మొత్తం వ్యవస్థ ఆటోమేటిక్ సిస్టం కావడంతో ఒకరితోనే ఫామ్ పర్యవేక్షణ.
- చిక్స్‌లో నిర్వహణలో భారీగా ఖర్చు తగ్గి అధిక ఉత్పత్తులు.
- కోళ్లఫామ్‌లో మృతి చెందే కోడిపిల్లల శాతం చాలా తక్కువ.
- నాణ్యమైన కోళ్లు, సమానమైన బరువులు ఉంటాయి.
- అనవసరంగా కోళ్లకు ఫీడింగ్, ఫీడ్ వృథా ఉండదు.
- కోళ్లు నాణ్యంగా ఉన్నందున కంపెనీలు వీటి సంరక్షణ రేటు ఎక్కువగా ఇస్తాయి.

ఆసక్తి ఉన్న రైతులకు ఈసీ పౌల్ట్రీ లాభదాయకమే



నా పొలంలో రూ.కోటి వెచ్చించి ఈసీ పౌల్ట్రీ ఫామ్ ఏర్పాటు చేశా. ఇందులో 26 వేల చిక్స్‌ను మేపుతున్నా. 32 రోజులకో పంట తీస్తున్నా. కోళ్ల బరువు కూడా 2.3 కిలోలుగా వస్తోంది. దీంతో కంపెనీవారు ధర కూడా ఎక్కువగానే ఇస్తున్నారు. పాత పద్ధతిలో కూలీల సమస్య, ఏటా ఐదు పంటలే. ఈసీలో ఓ కూలీ ఉంటే చాలు. ఏటా ఎనిమిది పంటలు చేసుకోవచ్చు. ఆసక్తి ఉన్న రైతులకు బ్యాంకులు 80 శాతం వరకు రుణాలను అందిస్తున్నాయి. వెలుగు గ్రూపులకు డీఆర్‌డీఏలోనూ రుణాలు పొందే అవకాశం ఉందని తెలిసింది. ఈసీ ఫామ్‌కు కట్టాలనే రైతులు తనను సంప్రదిస్తే అవసరమైన సూచనలు సలహాలిస్తా.

- పీఎస్ నాగరాజు, రైతు, వి.కోట

మీ సాయం.. మాకు కొండంత అండ

'తుపాను మా ఆశలు చిదిమేసింది. గూడు చెదిరి రోడ్డున పడ్డాం. మాకు మీ దయవల్ల కాస్త ఉపశమనం లభించింది. నిత్యావసర సరుకులిచ్చి మమ్మల్ని ఆదుకున్నారు. మీరు చేసిన సాయం..మాకు కొండ ధైర్యం ఇచ్చింది. మీ అండతో ఎలాంటి విపత్తులునైనా ఎదుర్కొగలుగుతున్నాం..' అని వరద బాధిత కుటుంబాలు ముక్తకంఠంతో నినదిస్తున్నాయి. రోజా చారిటబుల్ ట్రస్టు అందించిన ఆపన్న హస్తం మమ్మల్ని ఆదుకుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. - నగరి



మా కష్టాలు గుర్తించారు

నేను రోజు కూలీని. వర్షాలకు మా ఎస్టీ కాలనీ పక్కనే ఉన్న వంక పొంగి ప్రవహించడంతో వరద నీరు జనావాసాలపైకి వచ్చేసింది. నివాసాలు జలమయమయ్యాయి. ఇంట్లోని బియ్యం, సరుకులు, దుస్తులు, వస్తువులన్నీ వర్షపు నీటిలో తడిసిపోయాయి. మేము కట్టుబట్టలతో సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయాం. వర్షం ఆగి, నీరు నిలిచిపోయినా ఇంట్లోని సరుకులన్నీ తడిచిపోయాయి. వర్షంతో రెండు రోజులపాటు పనులు కూడా లేవు. అలా వెళ్లాలన్నా దారి లేదు. దారంతా వరద ప్రవాహం. ఏం వండాలి, ఏం తినాలి అంటూ దిగులు పడుతున్న సమయంలో మంత్రి ఆర్కే రోజా తన చారిటబుల్ ట్రస్టు ద్వారా బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు అందించారు. మా కష్టాలు గుర్తించి ఆ సమయంలో అందించిన సాయం మరువలేనిది.

– కన్నామణి, అత్తూరు ఎస్టీ కాలనీ, నింద్ర మండలం

ఆపదలో ఆదుకున్నారు



నేను భవననిర్మాణ కూలీ. మా ఎస్టీ కాలనీ పక్కనే వంక ఉండటంతో అప్పుడప్పుడూ ఇళ్లపైకి నీరు వచ్చేది. ప్రస్తుతం భారీ వర్షం కురవడంతో ఇళ్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంత మా ఇళ్లలో వస్తువులన్నీ తడిసిపోయాయి. అప్పుడే రేషన్ షాపు నుంచి తెచ్చిన బియ్యం నీట మునిగాయి. కుటుంబ సభ్యులకు ఏం వండి పెట్టాలో తెలియని పరిస్థితి. సరకులు తెచ్చుకోవాలన్నా దారిలో వరద నీటి ప్రవాహంతో వెళ్లలేని పరిస్థితి. నాతో పాటు మా ప్రాంతంలోని 45 కుటుంబాలది అదే పరిస్థితి. ఈ దశలో మంత్రి నిత్యావసర సరకులు అందించారు. ఆపద సమయంలో ఆమె అందించిన సాయంతో మాకు మేలు జరిగింది. మేమున్న ప్రాంతానికి తెచ్చి అందజేశారు. రెండు రోజుల పాటు ఆ సరకులే మా కడుపు నింపుతున్నాయి. ప్రభుత్వం తరపు సాయం కూడా త్వరలో అందిస్తామన్నారు. - పుష్పమ్మ, అత్తూరు ఎస్టీ కాలనీ, నింద్ర మండలం

పునరావాస కేంద్రానికి తీసుకెళ్లారు



మాది మహారాజపురం దళితవాడ. కొండ పక్కనే ఉండే ప్రాంతం కావడంతో తుపాన్ కారణంగా వచ్చిన భారీ వర్షాలకు కొండపై నుంచి వచ్చే నీటి ప్రవాహం మా ప్రాంతంలో ఎక్కువగా వచ్చేది. ఇది ముందుగానే గుర్తించిన అధికారులు ప్రత్యేక వాహనంలో మా ప్రాంతంలో ఉన్న వారిని, ఎస్టీ కాలనీలో ఉన్నవారికి మహారాజపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. రాత్రి అక్కడే అందరికీ భోజనం పెట్టి, బస కల్పించారు. వర్షం ఆగిపోయి, నీటి ప్రవాహం తగ్గిన తరువాత మా ప్రాంతాలకు సురక్షితంగా చేర్చారు. ఆపద వేళ సహకారం అందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.

- వి.మోహన్, మహరాజపురం దళితవాడ, విజయపురం మండలం

ఆందోళనవద్దు.. ఆదుకుంటాం

- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి రోజా పర్యటన



వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి రోజా

నగరి : తుపాను బాధితులు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ఆదుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి ఆర్కేరోజా భరోసా ఇచ్చారు. తుపాను ప్రభావిత ప్రాంతాలైన మున్సిపల్ పరిధిలోని కరకంతాపురం, నెత్తంకండ్రిగలో గురువారం మంత్రి పర్యటించారు. స్థానికులను వారికి ఎదురైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిచాంగ్ తుపాను తీవ్ర ప్రభావం చూపిందన్నారు. వరద నీరు పంటలపైన, నివాసాలనూ చుట్టు ముట్టడంతో కొన్ని ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్న సంఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయాధికారులు పంట నష్టం అంచనా వేస్తున్నారని, తడిసిన పంటను కాపాడుకోవడంపై సూచనలు ఇస్తున్నారన్నారు. అలాగే రెవెన్యూ అధికారులు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న నివాసాల వివరాలు సేకరించారన్నారు. ఛిద్రమైన రోడ్లు, కల్వర్టులను యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేస్తున్నామన్నారు. నివాసాల వద్ద చేరిన నీటిని తొలగించి, శుభ్రపరుస్తున్నామన్నారు. తన చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత ప్రాంతాల్లో బియ్యం, నూనె, పప్పు, కూరగాయలు అందజేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం తరపున అందే సాయం త్వరలో అందేలా చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్ బాలన్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బీఆర్వీ అయ్యప్పన్ పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక నిధి.. చేయూత మన విధి



సహాయం అందజేస్తున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : దేశ రక్షణ కోసం కృషి చేస్తున్న సైనికులు, వారి కుటుంబాలను ఆదుకోవడం మన విధి అని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని వి రాళాల సేకరణను కలెక్టరేట్‌లో ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సైనికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత సైన్యంలో చేరి, దేశ సేవ చేసేందుకు ముందు కు రావాలని పిలుపునిచ్చారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సేవలో పాల్గొని, ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సాహసోపేత వీరజవాన్లకు వందనం సమర్పించేందుకు, వారి కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఏడాది డిసెంబర్ 7వ తేదీన సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌సీసీ విద్యార్థులు వివిధ ప్రాంతాలకు విచ్చేసి విరాళాలు సేకరిస్తారని తెలిపారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రజాక్ ఖాన్, ప్రమోద్‌కన్నా, సీనియర్ అసిస్టెంట్ వినాయకరెడ్డి, రామచంద్ర, సురేంద్రబాబు, పాల్గొన్నారు.

పారదర్శక ఓటర్ల జాబితాకు కసరత్తు



జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి పకడ్బందీ కసరత్తు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు, చేర్పులు, మార్పులు, కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉందన్నారు. ఆ రోజు వరకు నమోదయ్యే దరఖాస్తులను ఈ నెల 26వ తేదీలోపు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఆమోదిస్తామని చెప్పారు. 2024వ సంవత్సరం జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామన్నారు. డిసెంబర్ 9వ తేదీ తర్వాత కూడా దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అయితే వాటిని జనవరి 5వ తేదీన ప్రచురించే తుది జాబితాలో చేర్చమని తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రచురించే జాబితాలో ఆ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి చేర్చుతామన్నారు. జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువత కచ్చితంగా ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కళాశాలల్లో చదువుతున్న యువత ఓటు నమోదు చేసుకోకపోతే ఈ నెల 9వ తేదీలోపు నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా తయారీ కసరత్తుకు జిల్లాలోని ఓటర్లు క్షేత్రస్థాయి అధికారులకు సహకరించాలన్నారు.

పకడ్బందీగా రీ సర్వే కసరత్తు

జిల్లాలో వైఎస్సార్ జగనన్న భూ రీ సర్వే కసరత్తు పకడ్బందీగా చేపడుతున్నట్లు జేసీ వెల్లడించారు. ఇప్పటికే మన జిల్లాలో మొదటి విడతలో 135 గ్రామాలు, రెండో విడతలో 93, మూడో విడతలో 106 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించామన్నారు. ప్రస్తుతం జిల్లాలో రీ సర్వే రెండు విడతల్లో పూర్తి కాగా, మూడో విడతలోని 106 గ్రామాల్లో ఈ నెలాఖరులోపు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మొదటి, రెండో విడతలో నిర్వహించిన రీ సర్వే చేసిన గ్రామాల్లో భూ హక్కు పత్రాలను పంపిణీ చేశామని చెప్పారు. రీ సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో రైతులకు కచ్చితంగా నోటీసులు ఇస్తారన్నారు. నోటీసులు ఇచ్చినప్పుడు తప్పులేవైనా ఉన్నట్‌లైతే రైతులు లిఖిత పూర్వకంగా అందజేస్తే సరిదిద్దుతామని చెప్పారు. గ్రామాల్లో స్వామిత సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పల్లెల్లో ఉన్న ఇళ్లకు ఈ సర్వేలో పట్టాలు ఇస్తామని చెప్పారు. ఆ పట్టాలను బ్యాంకుల్లో తనఖా పెట్టుకుని రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సర్వేకు ప్రజలు సకాలంలో రెవెన్యూ సిబ్బందికి అవసరమైన వివరాలు అందజేస్తే తప్పులు జరగకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు.



GROUP-2 Posts: 897
నోటిఫికేషన్ పై అవగాహన సదస్సు
రేపు @ 9 AM జియోగ్రఫీ లెజెండ్ శివాజి సార్
నారాయణ అకాడమి
7337292177/8978485559

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES: TIRUPATI
(AUTONOMOUS)
Accredited by NAAC in "A" grade, Accredited by NBA, New Delhi
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati - 517 520, Chittoor (A.P)
AP EAPCET/ECET/ICET/PGECET CODE: AITT
MBA & MCA SPOT ADMISSIONS 2023-24
Eligible candidates for admission into I Year MBA &MCA who have not taken admission in any college can attend **Spot Admissions at 10.00 a.m. on 12.12.2023** at the Institute premises with all original documents. Once candidate is allotted seat, he/she should complete the admission process by submitting the declaration and payment of fee on the same day. Interested and Eligible candidates can approach the Admin office / Contact the office on : **9701591084.**
Date: 08-12-2023
PRINCIPAL

క్లుప్తంగా

ఆరుగురు హోంగార్డులకు అవార్డులు



అవార్డు అందుకుంటున్న వరసిద్ధి వినాయక స్వామి ఆలయ హోంగార్డు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో విధులు నిర్వహించే ఆరుగురు హోంగార్డులకు ప్రతిభా అవార్డులు లభించాయి. ఈ నెల 6వ తేదీన హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా చిత్తూరు పోలీసు గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి అవార్డులు అందజేశారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈగా వీరన్న



చిత్తూరు కార్పొరేషన్: జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈగా వీరన్న గురువారం బాధ్యత లు స్వీకరించారు. ఆశాఖ క డప ఎస్ఈగా ఉన్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తిరుప తి జిల్లా ఎస్ఈ విజయ్‌కుమార్ అదనపు బా ధ్యతలు నిర్వహించారు.

రైతులతో ఆర్డీఓ సమావేశం

వి.కోట: మండలంలో నూతనంగా మంజూరైన నాలుగులేన్ల రహదారికి భూములు ఇచ్చిన రై తులతో గురువారం రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీఓ మనోజ్ కుమార్ చర్చించారు. భూ ములు ఎంత మొత్తంలో కోల్పోయారు? అందరికీ పరిహారం అందిందా,లేదా అని ఆరా తీశారు.

ప్రభుత్వ బళ్లు.. సౌకర్యాల పొదరిళ్లు

జనవాక్కు



విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలను ప్రభుత్వం అమలు చేస్తోంది. పేద విద్యార్థుల ఉజ్వల భవితకు బంగారు బాటలు వేస్తోంది. నాడు–నేడు పథకంతో సర్కారు పాఠశాలల రూపురేఖలు మార్చింది. పోటీ ప్రపంచంలో దీటుగా నిలబడేందుకు ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టింది. సెంట్రల్ స్కూళ్లకే పరిమితమైన సీబీఎస్ఈ సిలబస్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేలా డిజిటల్ తరగతులను ప్రారంభించింది. ట్యాబ్‌ల ద్వారా బైజూస్ కంటెంట్‌తో పిల్లలు ఇంటి వద్ద సైతం అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరుచుకునేలా కార్యాచరణ చేపట్టింది. విద్యావ్యవస్థను కొత్త పుంతలు తొక్కిస్తున్న ప్రభుత్వ విధానాలపై తల్లిదండ్రుల ఆనందం వారి మాటల్లోనే.. – చిత్తూరు కలెక్టరేట్

మా బడి... సరస్వతి గుడి



గతంలో మా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉండేది. గచ్చులేసిపోయి, పెచ్చులూడిపోయి అధ్వానంగా ఉండేది. ఆ పాఠశాలకు మా పిల్లలను పంపాలంటే భయమేసేది. నాకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు పిల్లలు మూడేళ్ల పాటు ఆ పాఠశాలలోనే చదివారు. అమ్మాయి ప్రస్తుతం ఈ పాఠశాలలో చదువుతోంది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాఠశాల రూపురేఖలు మారాయి. నేడు మా బడి సరస్వతి గుడిలా కనిపిస్తోంది. ప్రస్తుతం నా కుమార్తె కీర్తి ఆ పాఠశాలలోనే ఐదో తరగతి చదువుతోంది.

– నందిని, ఓజీ కుప్పం, నగరి మండలం

నాడు–నేడుతో అన్ని సౌకర్యాలు



మా పాప పేరు నందిని. గేట్ పుత్తూరులోని జెడ్పీ హెచ్ఎస్‌లో తొమ్మిదో తరగతి చదువుతోంది. నాడు–నేడు పథకంతో పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించారు. తాగేందుకు మినరల్ వాటర్, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, అందమైన తరగది గదులు, క్లాస్ రూమ్స్‌లో రంగురంగుల డెస్కులు, ఫ్యాన్లు, గ్రీన్ బోర్డులు, ఇంగ్లీష్ ల్యాబ్‌తో కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించారు. ప్రభుత్వ పాఠశాల అయినా ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అందంగా తీర్చిదిద్దారు. దీంతో పిల్లలు ఉత్సాహంగా పాఠశాలకు వెళ్లి చక్కగా చదువుకుంటున్నారు.

– పద్మ, విద్యార్థిని తల్లి, పుత్తూరు మండలం

గతంలో పట్టించుకునే వారే కాదు



నా కుమార్తె సాధియా నంజంపేటలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. నేను ప్రస్తుతం పాఠశాల కమిటీ చైర్మన్‌గా పని చేస్తున్నాను. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి గతంలో ఎన్నడూ జరగలేదు. టీడీపీ పాలనలో ప్రభుత్వ పాఠశాలలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. గతంలో పాఠశాలలో మరుగుదొడ్లు సరిగ్గా ఉండేవి కావు. బడుల అభివృద్ధి గురించి గత పాలకులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోని పరిస్థితి. జగనన్న పుణ్యమా అని మా పిల్లలను ప్రస్తుతం సర్కారు స్కూలులోనే సంతోషంగా చదివించుకుంటున్నాం. కార్పొరేట్ పాఠశాలల్లో ఇన్ని సౌకర్యాలు లేవు.

– రస్నా, సోమల మండలం

ప్రభుత్వ నిర్ణయం చాలా మంచిది



నా కుమారుడు మునితమస్ తమ్మినాయనిపల్లె ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. విద్యార్థుల చదువు, భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చాలా బాగున్నాయి. నేను చిన్నతనం నుంచి తమ్మినాయనిపల్లె పాఠశాల అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండేది. సౌకర్యాలు ఏమీ సరిగ్గా ఉండేవి కావు. గత్యంతరం లేక గతంలో చాలా మంది పిల్లలను ప్రైవేట్ బడులకు పంపించేవారు. పాఠశాలల అభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు చేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే. మౌలిక వసతులతోపాటు టీచర్లు చదువు బాగా చెప్పిస్తున్నారు.

–కె.సతీష్ కుమార్ ,సోమల మండలం

పాస్టర్లకు ప్రేమతో కానుక



పాస్టర్లకు కానుక అందజేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఆర్టీసీవైస్ చైర్మన్ విజయానందరెడ్డి

- ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి సేవలు అభినందనీయం
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- 300 మంది పాస్టర్లకు దుస్తులు, కుట్టు కూలీ అందజేత

చిత్తూరు రూరల్: ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి తలపెట్టిన పాస్టర్లకు ప్రేమతో కానుక కార్యక్రమం అభినందనీయమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లెలోని విజయానందరెడ్డి కార్యాలయంలో గురువారం చర్చి పాస్టర్లకు క్రిస్మస్ కానుక అందజేశారు. చిత్తూరు నియోజకవర్గంలోని 300 మంది పాస్టర్లకు రూ.1,500 విలువ చేసే దుస్తులు, కుట్టుకూలీ రూ.500 చొప్పున్న పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలకు అండగా ఉంటూ సంక్షేమ ఫలాలతో తోడు నీడుగా నిలుస్తున్నారన్నారు. కుల, మతాలకతీతంగా పనిచేస్తున్నారన్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం కింద రూ. 5 వేలు అందిస్తున్నారన్నారు. సీఎం స్ఫూర్తితో విజయానందరెడ్డి కూడా సేవ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారన్నారు. నియోజకవర్గ ప్రజలకు తానున్నంటూ తోచినంత సాయం చేస్తున్నారని చెప్పారు. సేవ చేయాలంటే గొప్పమనస్సు ఉండాలని, అది విజయానందరెడ్డిలో నిండుగా ఉందన్నారు. పాస్టర్లకు ప్రేమతో అందిస్తున్న ఈ కానుకను స్వీకరించి, క్రిస్మస్ పర్వదినాన్ని సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విజయానందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో ప్రజాసేవకు ముందడుగు వేశానన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలకు తోచినంత సాయం చేయాలన్న నినాదంతో అడుగులు వేస్తున్నానని చెప్పారు. ఈ చిరు కానుకను స్వీకరించి క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు. పలువురు పాస్టర్లు, నాయకులు మాట్లాడుతూ విజయానందరెడ్డి నిత్యం ప్రజాసేవలో ఉన్నారన్నారు. అనంతరం విజయానందరెడ్డి రాజకీయ భవిష్యత్ బాగుండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, పాస్టర్లు ప్రసాద్, జోబ్, షడ్రాక్, రాబర్ట్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి అయ్యప్ప మాలధారణ



అయ్యప్ప దీక్షా మాలధారణ చేపడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తిరుపతి కల్చరల్: రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి గురువారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధారణ చేపట్టారు. ఈమేరకు కపిలతీర్థంలో మంత్రి పుణ్యస్నానాలు ఆచరించి అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వీకరించారు. అనంతరం మంత్రి శ్రీకపిలేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పల్లెల్లో దొంగలు పడ్డారు!

- తాళాలు పగులగొట్టి బంగారు, వెండి చోరీ
- మరో ఇంటి తాళాలు ధ్వంసం
- క్లూస్‌టీం పరిశీలన

చౌడేపల్లె: స్థానిక పంచాయతీలోని చిత్రెడ్డిపల్లె, సదుం మండలం గొంగివారిపల్లెలో బుధవారం రాత్రి దొంగలు పడి దోచుకెళ్లిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. వరుసగా రెండిళ్ల తాళాలు పగులగొట్టి రూ.5 లక్షల విలువచేసే బంగారు, వెండి, నగదు చోరీ చేశారు. బాధితుల కథనం మేరకు.. చిత్రెడ్డిపల్లెకు చెందిన జయశ్రీ బుధవారం మధ్యాహ్నం తన ఇంటికి తాళం వేసుకుని, కుప్పంలో బంధువుల పెళ్లికి వెళ్లింది. రాత్రి గుర్తుతెలియని దుండగులు తాళాలు పగులగొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న 2 నెక్లెస్‌లు, 350 గ్రాముల వెండి నగలు, ఆరు జతల బంగారు కమ్మలు, రూ.55 వేలు నగదు అపహరించుకుని వెళ్లారు. మరుసటిరోజు ఇంటికి వచ్చిన ఆమె ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించింది. అలాగే ఆ పక్కనున్న పి.నరసింహులు ఇంటి తాళాలు ధ్వంసం చేసి, బీరువాలో శోధించారు. అక్కడ ఏమీ లేకపోవడంతో వెళ్లిపోయారు. జయశ్రీ ఇంటి గేటు తాళాలు మురుగునీటి కాలువలో పడేసి వెళ్లారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి, వేలిముద్రలను సేకరించారు. తన కుమార్తెల కోసం ఇటీవలే రూ.4 లక్షల వ్యయంతో నెక్లెస్‌లు కొనుగోలు చేశామని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.



జయశ్రీ ఇంట్లో పగులగొట్టిన బీరువా



నరసింహులు నివాసంలో పగులగొట్టిన బీరువా

తాళం వేసిన ఇంట్లో చోరీ

సదుం: తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన మండలంలో బుధవారం రాత్రి జరిగింది. బాధితుని కథనం మేరకు.. గొంగివారిపల్లెకు చెందిన జయప్రకాష్‌రెడ్డి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. సీసీ కెమరాలతో పాటు, ఇంట్లో ఉంచిన సేఫ్ లాకర్‌ను ఎత్తుకెళ్లారు. లాకర్‌లో 123 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక కేజీ వెండి ఆభరణాలు, రూ.1.5 లక్షల నగదు ఉన్నట్టు తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ మారుతి పరిశీలించారు. ఈ సంఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

11న సంగీత, నాటక పోటీలు

కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ప్రతిభ గల విద్యార్థులను జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య సంస్థలకు చెందిన అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 9 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. మొత్తం 10 కళారూపాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గాత్రం, సంగీతం,(వర్క్‌సీన్, మెలోడీ), నాట్యం(సంప్రదాయ, జానపద) విభాగాలు, బొమ్మలాట, నాటకం(ఏకపాత్రాభినయం) విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఒక విద్యా సంస్థ నుంచి ఒక్కొక్క కళా రూపంలో ఒక బాలుడు, ఒక బాలిక మాత్రమే విడివిడిగా పాల్గొనాలన్నారు. 2022లో జరిగిన కళాఉత్సవ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారు ఈ ఏడాది పోటీల్లో పాల్గొనడానికి అనర్హులన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు కళా రూపానికి సంబంధించిన అవసరమైన సామగ్రిని వారే తెచ్చుకోవాలని సూచించారు. ప్రతి కళా రూపానికి 5 నిమషాలు సమయం ఇస్తారని, ఆసక్తి కలిగినవారు డైట్ అధ్యాపకురాలు పీ. నిర్మల 9985837519, సునీత 9492633001, పీఎస్ అనిత 7780229110 నంబర్లకు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా సంప్రదించి వివరాలను తెలుసుకోవచ్చన్నారు. పోటీల్లో పాల్గొనేవారు తమ వివరాలను, పోటీ అంశాన్ని పై తెలిపిన వారితోపాటు డైట్ మెయిల్‌కు పంపించాలని కోరారు. పోటీ దారులు 11వ తేదీ సోమవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు డైట్‌కు చేరుకోవాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

భార్య తల నరికేశాడు!

- బాధితురాలి పరిస్థితి విషమం



బాధితురాలు వహిదా (ఫైల్)

రొంపిచర్ల: అనుమానంతో ఓ వ్యక్తి భార్య తల నరికిన సంఘటన గురువారం రాత్రి రొంపిచర్లలో జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య కథనం మేరకు.. రొంపిచర్ల పంచాయతీ పాశెం వీధికి చెందిన వహిదా (32) పీలేరుకు చెందిన కాజా కిజర్(42) దంపతులు 14 ఏళ్ల కిందట ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. భర్త ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తుండేవాడు. మూడేళ్ల కిందట భర్త ఉద్యోగానికి రాజీనామా చేసి, ఆటో నడుపుకుంటున్నాడు. ఈ క్రమంలో భార్య ఇతరులతో వివాహేతర సంబంధం కలిగి ఉందని అనుమానించాడు. దీంతో వారం రోజులుగా భార్యాభర్తలు ఘర్షణ పడుతున్నారు. గురువారం రాత్రి 7 గంటలకు కత్తితో భార్య తల నరికివేశాడు. దీంతో పిల్లలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆమెను పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు .అక్కడ డాక్టర్ల పరీక్షించి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, తిరుపతి సిమ్స్ ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. రొంపిచర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు ఆరా తీశారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

వెంకటస్వామి సేవలు మరువలేనివి



విగ్రహావిష్కరణ అనంతరం ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- విగ్రహావిష్కరణ సభలో మంత్రి పెద్దిరెడ్డి

శాంతిపురం: కెనమాకులపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ దివంగత ఎద్దులపల్లి జి.వెంకటస్వామి నాయుడు సేవలు మరువలేనివని రాష్ట్ర విద్యుత్, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొనియాడారు. గురువారం బడుగుమాకులపల్లె వద్ద వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మంత్రి ప్రసంగించారు. బడుగుమాకులపల్లెలో సంత ఏర్పాటు చేయటం ద్వారా పంచాయతీకి భారీగా ఆదాయాన్ని, అభివృద్ధిని అందించిన ఘనత వెంకటస్వామిదేనని చెప్పారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం తర్వాత మిగిలిన కాంగ్రెస్ వాదుల లాగే ఆయన కూడా జగన్‌మోహన్ రెడ్డి వెంట నడిచారని గుర్తు చేసుకున్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి 2019లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీ భరత్, స్థానిక సర్పంచ్ ఏవీ జయరాం ఈ పని పూర్తి చేశారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా భరత్‌ను, ఎంపీగా రెడ్డెప్పను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. భరత్‌ను గెలిపిస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ మేరకు ఆయనకు మంత్రి పదవి ఇచ్చి, కుప్పం ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వెంకటస్వామి కుటుంబ సభ్యులు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పసికందులకు ఆర్‌ఎంపీల వైద్యం వద్దు



మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ రవిరాజు

చిత్తూరు రూరల్: పసికందులకు ఆర్‌ఎంపీలతో వైద్యం చేయించవద్దని ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ రవిరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు నగరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం మాతా శిశుమరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మాతృమరణం, 10 శిశుమరణాలు జరిగిన ప్రాంతాల్లోని ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లను పిలిచి, ప్రశ్నల వర్షం కురిపించారు. మరణాలకు గల కారణాలపై లోతుగా విచారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని చెప్పారు. ముఖ్యంగా గర్భిణులు, ప్రసూతి సేవలపై అవగాహన కల్పించాలన్నారు. అవగాహలోపంతో చాలా మంది ఆర్‌ఎంపీల వద్ద వైద్యం చేయించుకుంటున్నారని చెప్పారు. వారు సిఫార్సు చేసే మందులు తిని, జబ్బులను కొని తెచ్చుకుంటున్నారన్నారు. అలాగే కొన్ని చోట్ల ఆర్‌ఎంపీలే విచ్చలవిడిగా అబార్షన్లు చేయిస్తున్నారని, వీటిపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పసికందుకు చికిత్స నిమిత్తం ఆర్‌ఎంపీ డాక్టర్ వద్దకు ఎలా వెళుతున్నారని, ఇంత జరుగుతున్నా క్షేత్రస్థాయిలోని ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చూడాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఉషశ్రీ, లత తదితరులు పాల్గొన్నారు.

భార్య హత్యకేసులో భర్తకు జీవితఖైదు



ముద్దాయి జగదీశ్వర్‌రెడ్డి

చిత్తూరు అర్బన్: అనుమానంతో కట్టుకున్న భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు విధిస్తూ చిత్తూరు ఆరో అదనపు జిల్లా కోర్టు జడ్జి న్యాయమూర్తి శాంతి తీర్పు ఇచ్చారు. ఏపీపీ హిమబిందు కథనం మేరకు.. ఐరాల పీఎస్.అగ్రహారం గ్రామానికి చెందిన సుస్మిత(34), జగదీశ్వర్‌రెడ్డి (40)కి ఇద్దరు ఇద్దరు పిల్లలు ఉన్నారు. జగదీశ్వర్‌రెడ్డి రోడ్డు రోలర్ వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు, సుస్మిత గృహిణి. మద్యం సేవించి వచ్చే భర్త తరచూ భార్యతో గొడవపడేవాడు. తన భార్య ప్రవర్తన బాగాలేదంటూ పలుమార్లు పంచాయితీ కూడా పెట్టాడు. భార్యపై అనుమానం పెంచుకున్న జగదీశ్వర్ రెడ్డి 2020 మే 25వ తేదీ రాత్రి మద్యం సేవించి, ఓ కత్తి తీసుకుని ఇంటికి వచ్చాడు. అప్పటికే నిద్రిస్తున్న సుస్మితపై కత్తితో దాడిచేసి, గొంతుకోసి పారిపోయాడు. ఈ ఘటనలో సుస్మిత అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఐరాల పోలీసులు కేసు నమోదు చేయగా, అప్పటి చిత్తూరు వెస్ట్ సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి దర్యాప్తు ప్రారంభించి.. ఆ మరుసటి రోజునే నిందితుడ్ని అరెస్టు చేసి, కోర్టుకు తరలించారు. నేరం రుజువుకావడంతో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కాగా సరైన సాక్ష్యాలను న్యాయస్థానం ఎదుట ప్రవేశపెట్టి, నిందితుడికి శిక్ష పడేలా చేసిన ఏపీపీ, కల్లూరు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, కోర్టు కానిస్టేబుల్ దామును అభినందిస్తున్నట్లు ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పురుషోత్తం



తోట పురుషోత్తం

చిత్తూరు అర్బన్: నగరంలోని ఆరో అదనపు జిల్లా న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా తోట పురుషోత్తంను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు నగరానికి చెందిన పురుషోత్తం మూడేళ్లపాటు ఏపీపీగా కొనసాగుతారని, నెలకు రూ.40 వేల గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా సోమవారం ఈయన బాధ్యతలు తీసుకోనున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

ONE SITTING

■ 10th, ఇంటర్ (All గ్రూప్స్), Govt. బోర్డు ద్వారా పై చదువులకు, ప్రమోషన్‌కు ఇవ్వబడును. Pass కానిచో Fee వాపసు. ✆ 9550700116.

■ ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Veterinary/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont: ✆ : 73383 76874

TAILORING

■ మా వద్ద టైలరింగ్ నేర్పబడును. NP గార్మెంట్స్, నియర్ RTO ఆఫీసు, BCM స్కూలు ప్రక్కన, కరకంబాడి రోడ్, తిరుపతి వాట్సప్ నెం.7670857579, 9347233407

Services

TOURS & TRAVELS

■ నర్మదానది పుష్కరాలకు రైలు యాత్ర. 3.5.24 తేది. 6రోజులు. టికెట్ 1కి 9000/-. 14రోజులు. టికెట్ 1కి 22500/-. వివరాలకు సంప్ర: కె.వాసు. నెల్లూరు. 94913 40504.

Wanted

■ తిరుమలలో కర్ణాటక భవన్‌లో హౌస్ కీపింగ్ రూమ్ బాయ్స్ కావలెను. సంప్రదించండి సెల్: 9886548243.

■ ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థ & Govt చే Approve పొందిన భీమా సంస్థ నందు పనిచేయుటకు Team Leaders కావలెను. Exp. ఇన్సూరెన్స్/మ్యూచువల్ ఫండ్స్/జనరల్ ఇన్సూరెన్స్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ వారికి ప్రాధాన్యత. ✆ 9505850438

■ Jobs for Tally Calling. Location: Chandragiri, Near Chaitanya Techno School, Contact Cell: 7013053283.

■ Job opportunities. Sales Advisors required in repuitated TATA Car Dealer Vijayabharathi in Chittoor Showroom, Qualification: Any Graduation, Experience: Freshers / Minimum 6 Months Experience in Any Sales, Salary: 10000 + Attractive Incentives. Call 9866451921 share biodata @ 9866196669.

■ స్పాట్ జాయినింగ్. ప్రభుత్వ సంస్థలో అవుట్ సోర్సింగ్ ద్వారా B.Sc/GNM/ ANM & కంప్యూటర్ Op./అటెండర్స్/ITI వాళ్లకు జాబ్స్ కలవు. A:18 to 35. 82979 22999.

■ వంట వాళ్ళు=3 (బిరియాని, చపాతి, సంగటి). Field/Helper Job= 5 మంది, జీ: 10 to 20,000+,డీలర్/ఏజెంట్స్/ షాప్/ రూం ఉన్న వారికి అధిక ఆదాయం. 9390900977.

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు అపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736926

■ బాదర బంది లేని స్త్రీ / పురుషులు వాచ్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్, వంటవారు, ఫ్రీ భోజనం / వసతి. జీతం : 13 - 18 వేలు. గోల్డెన్ ఓల్డేజ్ హోమ్, ATP. 8333081276.

■ Wanted Female Telecallers Qualification Any Inter/Degree Age Limit : 21 - 45 years. Salary: negotiable, working Location: Master Minds College, Tirupati. Contact: 8978180843, 7036316858

■ తిరుపతి, రేణిగుంట, పద్మావతి పాలెం రోడ్ ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్, లేడీగార్డ్స్, SO, ASO లు బాడీగార్డ్స్ కావలెను. Ex.సర్వీస్‌మెన్స్‌కు ప్రాధాన్యత. మంచి జీతం. సంప్ర: 8500405004, 8985422255

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K Ph: 9160900024/ 9640400073

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో కొన్ని ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ...

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
(రెవెన్యూ సెక్షన్)
Roc No.TTD-47022 (32)/102/2020 Dated: 06.12.2023
బూరగమంద గ్రామము, సదుం మండలము, చిత్తూరు జిల్లా నందలి తిరుమల తిరుపతి దేవస్థానములకు చెందిన భూములు ఎ.20.34 సెంట్లు విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూమిని (03) సంవత్సరములకు కౌలుకి ఇవ్వడానికి నిర్ణయించారు. ... టెండర్ సహిత వేలం తేది: 20.12.2023 ఉదయం 11.30 గంటలకు ... https:www.tirumala.org ... 0877-2264246 పై సంప్రదించగలరు.
ROC No.PR4/13961/Adv.No.288/PRO/2023 /Dt:07.12.2023
కార్యనిర్వహణాధికారి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా
షార్ట్ టెండర్ ప్రకటన ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఆర్.సి.నెం.21/4410/2023 తేది : 07-12-2023
... తేది : 01-01-2024 నుండి 31-12-2024 వరకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ కోరబడుచున్నవి.
... www.tender.apeprocurement.gov.in లో apendoments marketing నందు చూడగలరు. ... ఫోన్ నెం. 08573-281747, 9502783666, 9491777020 ద్వారా తెలుసుకొనవచ్చును.
సం/- ఎ.వెంకటేశు, కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కలెక్టర్

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
డ్రైవర్ కావలెను
తిరుపతిలో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు 6 సంవత్సరములపై అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యం.
✆ 8019450540, 6300677131

WANTED
సోలార్ కంపెనీలో పనిచేయుటకు
Front Office : 1 (Lady) (Any Degree)
Area Sales Manager : Male (Any Degree)
Technician : Male (10th Class)
Nakshatra Renewble Energy Pvt. Ltd.,
7671987567, 9391924356
20-1-91/1K, Opp SK Hotel, TML Bypass Road, Tirupati - 517501